హైడ్రాతో ప్రజల హైరానా

తమ ఇండ్లకు మార్కింగ్ వేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్వాన్ దరియాబాగ్ బస్తీ వాసులు

- నిద్రలేని రాత్రులు గడుపుతున్న ప్రజలు
- ప్రభుత్వానికి శాపనార్థాలు
- సంవత్సరాల పాటు రూపాయి, రూపాయి కూడబెట్టి కట్టుకొన్న ఇండ్లను కూల్చడం ఎంతవరకు న్యాయమంటున్న పేదలు
- ఓట్లు గెలిపించినందుకు మాకు చేసే న్యాయం ఇదేనా?
- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న స్థానికులు

కార్వాన్, సెప్టెంబర్28 : తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల పట్ల అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఎందరో పేదలు తమ ఇండ్లను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. హైడ్రా పేరుతో ప్రజల ఇండ్లను కూల్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ కూడా ప్రజల పై దయా దాక్షిణ్యాలు చూపడం లేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ వైఖరి ప్రజల పాలిట శాపంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రా పేరుతో చెరువుల రక్షణ అంటూ పేదల ఇండ్లను కూల్చుతున్న విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో కార్వాన్ మూసీ పరీవాహక ప్రాంతంలో కూడా పేదల ఇండ్లను కూల్చేందుకు ప్రభుత్వ అధికారులు శుక్రవారం నుంచి మార్కింగ్ ప్రారంభించారు. అయితే కొన్ని ఇండ్లకు మార్కింగ్ చేసిన అనంతరం ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసన రావడంతో వెనక్కి తగ్గిన అధికారులు శనివారం ఉదయం నుంచి మళ్లీ ఇండ్లకు మార్కింగ్ మొదలుపెట్టారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎవరూ ఎదురించలేరని ఎదిరిస్తే మీకే కష్టాలు తప్పవంటూ, ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్‌రూంలు తీసుకొని ఇప్పుడు ఉంటున్న ఇండ్లను ఖాళీ చేయాలని పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు. దీంతో బెంబేలెత్తిన పేదలు తామేమీ చేయలేమంటూ మార్కింగ్ చేస్తున్న అధికారుల జోలికి వెళ్లకుండా వాళ్లు చెప్పినట్లు నడుచుకున్నారు. ఈ క్రమంలో కార్వాన్ దరియాబాగ్ బస్తీలోని 66 మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలను రెవెన్యూ అధికారులు మంజూరు చేశారు. రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్‌రూం పట్టాలను ఇండ్లు కోల్పోయిన బాధితులు రోధిస్తూ . అయిష్టంగా ఏమి చేయలేని దీనస్థితిలో తీసుకున్నారు.

ఇండ్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారికి పట్టాలు ఇస్తున్నాం

కార్వాన్ దరియాబాగ్‌లో మూసీ తీరంలో ఉంటున్న వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇండ్లు ఇచ్చిన వారి ఇండ్లకు మార్కింగ్ చేసి 66 మందికి జియాగుడాలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు అందజేశాం. శుక్రవారం జుమ్మేరాత్ బజార్‌లోని 16 మంది ఇండ్లు కోల్పోయిన వారికి కూడా జియాగుడాలోని డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాం. మిగతా ఒప్పుకున్న వారికి కూడా డబుల్ బెడ్ రూంలు కేటాయిస్తాం.

– జ్యోతి, తాసీల్దార్

స్థానికులకే డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలి

జియాగూడలో గత ప్రభుత్వం క్వార్టర్లను కూల్చి నూతనంగా డబుల్ బెడ్‌రూంలు నిర్మించింది. మొత్తం 840 డబుల్ బెడ్‌రూం నిర్మించగా అందులో పాత నివాసితులకే 550 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూంలు అందించారు. మిగతా 270 డబుల్ బెడ్‌రూంలు ఖాళీగా ఉన్నాయి. వీటిని స్థానికులైన జియాగూడతో పాటు కార్వాన్ ప్రాంత ప్రజలకు మాత్రమే కేటాయించాలని తాము గత 4 ఏండ్లుగా ప్రభుత్వంతో పోరాడుతున్నాం. ఇప్పుడు ప్రభుత్వం ఎక్కడెక్కడో ఇండ్లను కూల్చి వారందరికీ జియాగూడలో డబుల్ బెడ్‌రూంలు కేటాయిస్తే స్థానికులు ఎక్కడికి వెళ్లాలి. ఇప్పుడు తమ ప్రాంతంలోని ఇండ్లను తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జియాగూడ డబుల్ బెడ్‌రూంలు స్థానికులకే ఇవ్వాలి.

– బోయిని దర్శన్, జియాగూడ కార్పొరేటర్

50 ఏండ్లుగా ఇక్కడే ఉంటున్న

నేను 50 ఏండ్లుగా జియాగుడాలో కిరాయికి ఉంటున్నా. గతంలో డబుల్ బెడ్‌రూంల పథకంలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నా. నాకు ఇప్పటి వరకు ఇల్లు కేటాయించలేదు. నా భార్య హృద్రోగి. అమె ఆరోగ్యం సరిగా లేదు. లేబర్ పని చేసుకొని బతుకుతున్న తనకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇచ్చి ఆదుకోవాలి. ఇండ్లు ఉన్న వారికి కూల్చేసి ఇస్తున్న ప్రభుత్వం అసలే ఇండ్లు లేని వారికి కూడా ఇవ్వాలి.

– రాజు, లేబర్

చాలా ఏండ్లుగా కిరాయి ఇంట్లోనే ఉంటున్నాం

నేను మా అమ్మతో కలిసి చాలా ఏండ్లుగా జియాగుడాలో కిరాయి ఇంట్లోనే ఉంటున్నాం. మా అమ్మ శోభారాణి పేరుతో డబుల్ బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసుకున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు ఇల్లు కేటాయించలేదు. ఇపుడు వేరే వాళ్లకి జియాగుడాలో ఇవ్వడం బాధాకరం, అనేక అనేక ఏండ్లుగా జియాగుడాలో ఉంటున్న తాము ఎక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం ఆదుకోవాలి.

– వినయ్, స్థానికుడు

మేము మూడు కుటుంబాలు కలిసి ఉంటున్నాం ఒకే ఇల్లు కేటాఇస్తే ఎలా?

మేము ముగ్గురు అన్నదమ్ములం అందిరికీ కలిసి 60 గజాల స్థలంలో రెండంతస్తుల్లో ఇల్లు కట్టుకొని 12 ఏండ్లుగా ఉంటున్నాం. ఇపుడు ప్రభుత్వం కేవలం ఒక డబుల్ బెడ్‌రూం ఇచ్చి వెళ్లిపొమ్మంటే మేం ఎక్కడికి వెళ్లాలి. మా ముగ్గురికీ మూడు ఇండ్లు కేటాయించి మమ్ములను ప్రభుత్వం ఆదుకోవాలి. మాకు ప్రభుత్వం అన్యాయం చేయొద్దు.

– నవీన్, స్థానికుడు

మాది 50 గజాల స్థలంలో రెండస్తుల భవనం

నాకు దరియాబాగ్‌లో 50 గజాల స్థలంలో రెండస్తుల భవనం ఉంది. ఇప్పుడు అధికారులు నా ఇంటికి మార్కు వేసి వెళ్లిపొమ్మని చెప్పారు. జియాగుడాలో డబుల్ బెడ్‌రూం పట్టా ఇచ్చారు. కానీ మా కుటుంబానికి డబుల్ బెడ్‌రూం సరిపోదు. ఇదెక్కడి న్యాయం.

– దుర్గేశ్, ఇల్లు కోల్పోయిన బాధితుడు

అనేక ఏండ్లుగా ఉంటున్నాం

నేను అనేక ఏండ్లుగా జియాగుడాలో నివసిస్తున్నాను. నా భర్త కు పక్షవాతం. నా కూతురికి పెండ్లి చేస్తే ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత అల్లుడు ఎక్కడికో వెళ్లిపోయాడు. ఇపుడు నా భర్త, కూతురిని నేనే పోషించాలి. కిరాయి ఇంట్లో ఉంటున్న తనకు ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్‌రూం కేటాయించాలి.

– మీరా, స్థానికురాలు

భగత్ సింగ్‌కు ఘన నివాళి

భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని రహీంపురాలో భగత్ సింగ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన నాగిరెడ్డి, మనోహర్ గైక్వాడ్, శోభాబాయి తదితరులు. – అబిడ్స్

అబిడ్స్ : మాజీ కార్పొరేటర్ పరమేశ్వరీ సింగ్, నరేశ్‌సింగ్, రాకేశ్‌సింగ్, కుమార్, రవి

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

నిజాం కళాశాల పీజీ ఫైనల్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌రెడ్డి

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 28 : నిజాం కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాప కులతో మెరుగైన శిక్షణను అందిస్తున్నట్లు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా అన్నారు. ఈ మేరకు శనివారం నిజాం కళాశాలలో పీజీ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థులు కళాశాలను వీడుతున్న సందర్భంగా ఆయన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డితో కలిసి పీజీ హాస్టల్‌లో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కళాశాల విద్యను అభ్యసించి వెళుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని అన్నారు. సమాజంలో ఉన్న కాంపిటేటివ్ పోటీలలో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్ర మంలో పీజీ హాస్టల్ మెస్ వార్డెన్ డాక్టర్ మచ్చ రమేశ్, కేర్ టేకర్ రమేశ్, మెస్ ఇన్‌చార్జి కుమార్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా.. పేదల ఇండ్ల జోలికొస్తే అడ్డుకుంటాం

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న గాలి వినోద్‌కుమార్

రవీంద్రభారతి,సెప్టెంబర్ 28 : కులమతాలకు అతీతంగా సవ సమాజ నిర్మాణమే లక్ష్యంగా బహుజన రక్షణ సమితి కృషిచేస్తుందని సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పాకాల దానియేలు ప్రకటించారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావ్‌పూలే, అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తిని గడపగడపకూ తీసుకెళ్తామని పేర్కొన్నారు. బీసీ కులగణన జరగాలని జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పేదల పొట్టగొడుతూ హైడ్రా పేరుతో హైడ్రామా ఆడుతుందని విమర్శించారు. పేదల నివాసాల జోలికి వస్తే అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సమితి ప్రధాన కార్యదర్శి ఆనంద్, అధికార ప్రతినిధి కాశి సతీశ్, రాష్ట్ర నాయకులు భాస్కర్‌గౌడ్, గోపాల్, మహిళా నాయకులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు అమీర్ ఉల్లాఖాన్ తదితరులు

కాచిగూడ,సెప్టెంబర్ 28: పిల్లలను క్రమశిక్షణ, ఒరవడికతో పెంచినప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఆధిరోహిస్తారని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు డాక్టర్ అమీర్ ఉల్లాఖాన్ అన్నారు. నారాయణగూడ రెడ్డి మహిళా కళాశాలలో శనివారం 17వ రీజినల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఫెయిర్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా అమీర్ ఉల్లాఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా వివిధ రకాల వైజ్ఞానిక ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులు తయారు చేసి అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్యుతాదేవి, ఆరీవుద్దీన్, డాక్టర్ ఖాజీ ఎస్.అజ్గర్, సుమేయిర నాసర్, ధర్మేందర్‌రావు, ప్రభాకర్‌గాంధారి, నతానియల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతిసామరస్యాలు

జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపతులు అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి అనుగ్రహభాషణం చేస్తున్న కార్యక్రమంలో కె.వి. రమణాచారి

హాజరైన భక్తులు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 28 : భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్తు అధ్యక్షుడు జె.ఎస్.వి. శివప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని తాడుబండు వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో శనివారం సాయంత్రం శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి అనుగ్రహభాషణం ఆధ్యాత్మికతను ప్రబోధించింది. అశాంతి, భావోద్వేగాలకు, అభద్రతాభావానికి గురవుతున్న సమాజానికి శాంతి సామరస్యాలతో జీవనం సాగించే సమాజం నిర్మాణమే లక్ష్యంగా ఆధ్యాత్మిక గురువులు కృషి చేయాలని విద్యాశంకర భారతి ఉద్బోధించారు. హిందూ ధర్మం విస్తృత ప్రచారం జరగవలసిన అవసరాన్ని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణాచారి తన ప్రసంగంలో వివరించారు. ధర్మపరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు.

'డీఈఐవో వెంకన్న నాయక్‌ను విధుల్లో నుంచి తొలగించాలి'

గన్‌ఫౌండ్రీలోని రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 28 : అనుమతులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ కళాశాలలకు కొమ్ము కాస్తున్న డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకన్న నాయక్‌ను తక్షణమే విదుల నుంచి తొలగించాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తీక్ మాదిగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గన్ ఫౌండ్రీలోని మహబూబి యా కళాశాల ఆవరణలోని డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు డీఈ ఐవోను తక్షణమే తొలగించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్‌లోని నానో కళాశాలకు అనుమతులు లేకున్నా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీఈఐవోకు వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్మిషన్ ఓ చోట ఫీజులు వసూలు చేసేది మరో చోట అలా రంగారెడ్డి జిల్లా పరిధజలో అనుమతులు లేకుండా 7 భవనాలలో ప్రైవేట్ కళాశాలలు కొనసా గుతున్నా డీఈఐవో వెంకన్న నాయక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. తక్షణమే డీఈఐవో వెంకన్న నాయక్‌ను తొలగించాలని లేని పక్షంలో ఇంటర్మీడియట్ బోర్డును ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పద్దెత్తున ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు మందరాజు మాదిగ, సభ్యులు వినయ్ మాదిగ, శ్రీను మాదిగ, వై అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మహాలక్ష్మి,కరాటే మాస్టర్ గోపాల్‌రెడ్డి

కాచిగూడ,సెప్టెంబర్ 28: ఆత్మ రక్షణ కోసం ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవడానికి ముందుకు రావాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి అన్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీన యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో 19వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్ షిప్-2024 పోటీలు నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి కరాటే చాంపియన్ షిప్ పోటీల వాల్‌పోస్టర్‌ను శనివారం అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, కరీం, సుభాశ్, శ్యామ్‌కుమార్‌హంస, అమృతారెడ్డి, ఘన సంతోషిణిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల చెక్కు అందజేత



వీహెచ్ నుంచి చెక్కును అందుకుంటున్న అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు

అంబర్‌పేట, సెప్టెంబర్ 28 : బోనాల పండుగకు ప్రభుత్వం తరపున ఇచ్చే రూ.8లక్షల చెక్కును మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు దేవస్థాన సేవా సమితి ప్రతినిధులకు శనివారం అందజేశారు. సమితి ప్రతినిధులు పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, వై.శంకర్‌గౌడ్, బింది మల్లిఖార్జున్‌గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, చెంగలి సుధాకర్, దోమకొండ కిషోర్, పి.గిరిధర్‌గౌడ్, ప్రతినిధులు కోటం అనిల్‌కుమార్, పి.మహేందర్‌గౌడ్, రావుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో అల్ట్రా సైకిల్ ర్యాలీ

సైకిల్ రేస్ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ

అబిడ్స్, సెప్టెంబర్ 28 : ఆయిల్ సంస్థ ఇండియన్ ఆయిల్ అధ్వర్యంలో అల్ట్రా సైక్లింగ్ రేస్ నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతినిధులు రూపొందించిన బ్రోచర్‌ను కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. శ్రీ నగర్ నుంచి అక్టోబర్ 10న అల్ట్రా సైక్లింగ్ రేస్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ రేసులో పాల్గొని పూర్తి చేసిన వారికి వరల్డ్ ఫేమస్ అల్ట్రా సైక్లింగ్ రేస్ అయినటువంటి రేస్ అక్రాస్ అమెరికాకు అర్హత సాధిస్తారని తెలిపారు. శ్రీ నగర్‌లో ప్రారంభమయ్యే ఈ రేసు 3,758 కిలోమీటర్లు ప్రయాణం చేసి తమిళనాడులోని కన్యాకుమారి వద్ద రేసు ముగుస్తుందన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఓసీఎల్) ఈ రేసుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

లోక్ అదాలత్‌లో 1,51,373 కేసులు పరిష్కారం

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్‌లో 1,51,373 కేసులను పరిష్కరించబడ్డాయి. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో పీఎల్‌సీ క్రిమినల్ కేసులు 2,88,135 తొలగించారు. క్యాలెండర్ కేసులు (ఐపీసీ) – 2902, చెక్ బౌన్స్ – 389, ఎక్సైజ్ – 275, డీవీసీ – 01, సమ్మరీ ట్రాయల్ కేసులు – 1,45,735, క్రిమినల్ అపీల్ – 11,, ఎల్కక్టిసిటీ యాక్ట్ కేసులు – 2712 పరిష్కరించడం జరిగింది.

ప్రాథమిక స్థాయిలోనే రాజీకి ప్రోత్సహించాలి ..

నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ ప్రధాన ఉద్దేశం పెండింగ్ కేసుల పరిష్కారమని, ప్రాథమిక స్థాయిలోనే కేసులను రాజీ చేసుకునేందుకు మెజిస్ట్రేట్లు కక్షిదారుల్ని ప్రోత్సహించాలని 1వ అదనపు జిల్లా జడ్జి రమాకాంత్ స్పష్టం చేశారు. నాంపల్లి కోర్టులో శనివారం ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ ప్రారంభోబోత్సవానికి అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసు చివరి దశకు చేరుకున్న సమయానికి రాజీ చేసుకోవడం వల్ల ఉపయోగంలేదని, ప్రారంభ దశలోనే కేసులను రాజీ చేసుకునేలా సహరించడం వల్ల సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. ప్రతీ మూడు నెలలకోసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడంతో పెండింగ్ కేసుల భారం తగ్గుతుండడం గమనార్హం అన్నారు. రాజీ చేసుకుని తమ కేసులను తొలగించుకున్న ఇరు పార్టీలకు చెందిన కక్షిదారులకు ఆయన ఆవార్డు కాపీలను ప్రదానం చేశారు. అపీలు (ఉన్నత న్యాయస్థానం) చేసుకునే అవకాశం లేనందున కక్షిదారులకు లోక్ అదాలత్ భరోసా కల్పిస్తున్నదని వివరించారు. హైదరాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ అరుణకుమారి నేతృత్వంలో ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్యవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నిందితుల తరపు న్యాయవాదులకు సమాచారం అందించి వారి సమక్షంలోనే కేసులను తొలగించేందుకు ప్రొసిడింగ్ ఆఫీసర్లు (మెజిస్ట్రేట్లు) చర్యలు చేపట్టాలని కోరారు.

రాజీ చేసుకున్న కక్షిదారులకు అవార్డు పత్రాన్ని అందిస్తున్న జిల్లా జడ్జి రమాకాంత్, కార్యదర్శి అరుణాకుమారి

ముగిసిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వేడుకలు

1979 నుంచి ప్రగతి మహావిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని మహా విద్యాలయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ మాధవీలత, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామింగ్ ఆఫీసర్ శోభారాణిఅన్నారు. బొగ్గులకుంట హనుమాన్ టేక్డీలోని ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ దినోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వేడుకలలో భాగంగా జాతీయ సేవా పథకం పతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్

పనిచేసే వారిని ప్రజలు ఎల్లప్పడూ గుర్తుపెట్టుకుంటారు

ప్రజల కోసం పనిచేసిన అధికారులను ప్రజలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటారని నానల్‌నగర్ ఇందిరానగర్ కోవెల రంగనాయక స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు ఎస్ జనార్దన్ అన్నారు. శనివారం గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ, నానల్‌నగర్ కోవెల రంగనాయకుల స్వామి ఆలయాల ఈవోగా పనిచేసి పదవీవిరమణ పొందుతున్న శ్రీనివాస్ రాజు కోవెల రంగనాయకస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. నాయకులు జనార్దన్, నర్సింహా, గుంటి విజయ్ బాబు,అశోక్,సాయిబాబాచారి, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం, సెప్టెంబర్ 28

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

కాచిగూడ,సెప్టెంబర్ 28: ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ అన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం హెల్మెట్ వాడకం, డ్రైవింగ్ లైసెన్స్‌పై వాహనదారులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు తమ రక్షణ కోసం తప్పకుండా హెల్మెట్‌ను ఉపయోగించాలని సూచించారు.

గాంధీ జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శనివారం అంబర్‌పేట డివిజన్ మున్సిపల్ కాలనీ కమ్యూనిటీలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, ఏఎంహెచ్‌వో హేమలత తదితరులతో కలిసి ఎమ్మెల్యే కాలేరు హాజరై పేరుకు పోయిన చెత్త వ్యర్థాలను శుభ్రం చేయించారు. – గోల్కొండ

డాక్టర్ కేఎంకే రెడ్డికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డు

ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా దవాఖాన కార్డియాలజీ విభాగం హెచ్ఓడీ, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కేఎంకే రెడ్డికి ఉత్తమ కార్డియాలజిస్ట్ అవార్డును అందజేసిన తెలంగాణ సిటిజెన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్. పీజీ వైద్యులు డాక్టర్ అవినాశ్ బిరాజ్, డాక్టర్ భరత్ కుమార్‌రెడ్డి, డాక్టర్ సుప్రీత్, డాక్టర్ వాసంతి, డాక్టర్ నాగుల ప్రవీణ్, ప్రొఫెసర్ జయ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు. – అబిడ్స్, సెప్టెంబర్ 28

డీజేలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం

దసరా పండుగను పురస్కరించుకుని నిర్వహించే దుర్గా మాత నవరాత్రి ఉ